TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 17 | 6- 4 - 2024 శనివారం | పేజీలు : 6 | వెల.4/-

## నా ఫోనూ ట్యాపింగ్ చేశారు

- వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ట్యాపింగ్‌పై గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- పదేళ్ల మోదీ పాలనను చూడండి.. ఉగ్రవాదాన్ని తరిమేశారు
- ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారు
- అయోధ్య రామ మందిర నిర్మాణం జరిగింది
- పోలింగ్ రోజున అందరూ ఓటు హక్కు వినియోగించుకోండి..

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గవర్నర్ జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. అంబర్ పేటలో ఆయన శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు ఆయన మాజీ ఉప ప్రధాని, దివంగత నేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నగరంలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసి డబ్బులు వసూలు చేసినట్టు వార్తలు వస్తున్నాయని చెప్పారు. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఎన్నికల సమయంలో తన ఫోన్ ను కూడా ట్యాప్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వదిలి పెట్టినా, బీజేపీ వదలదని తేల్చి చెప్పారు.

### మోదీ పదేళ్ల పాలనను చూసి ఓటేయండి..

రైతులకు కొత్త రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ప్రధానిగా మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేశారని అన్నారు. బీజేపీ మాట ఇచ్చినట్టుగా రామాలయాన్ని నిర్మించిందన్నారు. దివ్యమైన భవ్యమైన రామమందిర నిర్మాణాన్ని మోదీ చేపట్టారని తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ లాంటి వాళ్లు రెచ్చగొట్టినా, ఏ ఒక్క ముస్లిం కూడా రామమందిరం నిర్మాణాన్ని వ్యతిరేకించ లేదన్నారు. ఐఎస్ఐ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసి పాకిస్థాన్‌ను ఒంటరిని చేశారన్నారు. 75ఏళ్ల తర్వాత ఉగ్రవాద దాడుల నుండి భారతదేశాన్ని విముక్తి చేశారని తెలిపారు.

### మరోసారి మోదీ గెలిస్తే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్

మూడోసారి ప్రధానిగా మోదీ కావాలని దేశం కోరుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మోడీ మంచి పరిపాలనతో దేశాన్ని ఐదవ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదిగేలా చేశారన్నారు. గుడ్ గవర్నెన్స్, ఈజీ ఆఫ్ డూయింగ్ లతో దేశానికి మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. దేశాన్ని ప్రపంచంలో మూడవ ఆర్థిక దేశంగా నిలపాలన్నదే మోదీ ఆశయమన్నారు. జాతీయ రహదారులకు విస్తరణ రైల్వే లైన్లో ఆధునీకరణతో మోదీ దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.

### అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి..

దేశంలో 7 దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయని, మే 13న తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయన్నారు. నగర ప్రజలను కోరేది ఒక్కటేనని, అందరూ తమ ఓటు హక్కు వినియోగించాలి, ఓటు మన ప్రాథమిక హక్కు అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యం గురించి అబ్దుల్ కలాం ఎంతగా వివరించారో మనకు తెలుసన్నారు. ఎంఐఎం ఉన్న ప్రాంతాల్లో 80శాతం ఓటింగ్ పోల్ అవుతుందన్నారు. మనం నివసించే ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదవుతుందని, పోలింగ్ శాతం పెంచే దిశగా క్యాంపెన్ చేయాలన్నారు.





- కేయూ భూములు కాజేసిన వర్సిటీ అధికారులు, పోలీసులు, నేతలు
- కాకతీయ విశ్వవిద్యాలయ భూములు అన్యాక్రాంతం
- కలెక్టర్ సర్వే.. 51 ఎకరాలు మాయమైనట్లు గుర్తింపు
- విచారణ కమిటీ నివేదికను తొక్కిపెడుతున్న అధికారులు
-దర్యాప్తు జరిపిస్తే వందల కోట్ల భూ దందా వెలుగులోకి

## కబ్జాలపై చర్యలేవీ?

**వరంగల్, ఏప్రిల్ 5**

కాకతీయ యూనివర్సిటీ భూములు కబ్జాకోరుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. వర్సిటీ అధికారులు, పోలీసులు, రాజకీయ నేతలు, రౌడీ షీటర్లు యథేచ్ఛగా విశ్వవిద్యాలయ భూములను ఆక్రమించేస్తున్నారు. అంతా తెలిసినా వర్సిటీ అధికారులు చోద్యం చూస్తుండటంతో రూ.వందల కోట్ల విలువ చేసే 51 ఎకరాల భూములు ఇప్పటికే మాయమయ్యాయి. కబ్జాలపై విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను తొక్కి పెడుతూ యూనివర్సిటీ అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వరంగల్‌లో కాకతీయ యూనివర్సిటీని 1976లో ఏర్పాటు చేశారు. అప్పుడు వర్సిటీ కోసం కుమారపల్లిలో 188.28ఎకరాలు, లష్కర్ సింగారంలో 309.20 ఎకరాలు, పలివేల్పుల శివారులో 175.14ఎకరాల చొప్పున 673.12 ఎకరాల భూమిని కేటాయించారు. అయితే, ప్రధాన రహదారి వెంట మాత్రమే ప్రహరీ నిర్మించారు. వెనుక భాగంలో గోడ లేకపోవటంతో పలివేల్పుల, డబ్బాల ఏరియా, ముచ్చర్ల రోడ్డు వైపు ఉన్న భూముల్లో చాలా వరకు వర్సిటీ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, రౌడీషీటర్లు, పోలీసు అధికారులు దొరికినంత కబ్జాలు చేసుకున్నారు. సర్వే నంబరుకు బై నంబర్లు, వేరే అదనపు నంబర్లు వేసుకుని రికార్డుల్లో మార్పు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 2021లో అప్పటి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం(డీజీపీఎస్) ద్వారా వర్సిటీ భూములను సర్వే చేయించారు. అయితే 622.2 ఎకరాల భూములే లెక్కలోకి వస్తున్నాయి. సుమారు 51 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గుర్తించారు. ఇందులో 229, 234, 412, 413, 414 సర్వే నంబర్లతో పాటు మరికొన్ని సర్వే నంబర్లలో భూములు కబ్జా అయినట్టు తేలింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎకరాకు రూ.3 కోట్లకుపైగా ధర పలుకుతోంది. రూ.150 కోట్లకుపైగా విలువైన భూములు మాయమయ్యాయి.

### అంతా తెలిసినా.. చర్యలు శూన్యం..

వర్సిటీలో కబ్జాల పర్వం కొనసాగుతున్నా.. వర్సిటీ అధికారులు పట్టించుకోవటం లేదనే ఆరోపణలున్నాయి. 2021లో డీజీపీఎస్ ద్వారా సర్వే చేసి 622.20ఎకరాల వర్సిటీ భూములు ఉన్నట్లు నివేదిక ఇచ్చారు. అందులోనూ కొంత మేర భూములు కబ్జాకు గురైనట్లు తేలింది. కేయూ ఉద్యోగి అశోక్‌తో పాటు మరో ఇద్దరు, కొంతమంది పోలీసు అధికారులు, రౌడీషీటర్లు, రాజకీయ నాయకులు కలిసి మొత్తం 19 మంది అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. 2023లో కలెక్టర్ ప్రత్యేక సర్వే చేయించగా ఆ నివేదికలో కూడా కేయూ ఉద్యోగి అశోక్‌తో పాటు మరో ఇద్దరి పేర్లను ప్రస్తావించారు. కేయూ వీసీకి వీరు సన్నిహితంగా ఉండటం వల్లే వారిపై చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలున్నాయి. 214 సర్వే నంబరులోని ఎకరం 36 గుంటల భూమి కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆ భూమిని దక్కించుకునేందుకు వర్సిటీ అధికారులు న్యాయ పోరాటం చేయటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2021 నుంచి వర్సిటీ భూములపై స్పష్టత రావటంతో పాటు కబ్జాదారుల పేర్లు బయటకు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవటం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## వామహస్తం

- కాంగ్రెస్ - సీపీఐల మధ్య కుదిరిన సీట్ల ఒప్పందం
- గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి సీపీఐ పోటీ
- ఎనిమిది అసెంబ్లీ స్థానాలలో బరిలోకి..
- కోస్తాలో 3, రాయలసీమలో 5 అసెంబ్లీ సీట్లను సీపీఐకి ఇచ్చిన కాంగ్రెస్

**అమరావతి :** ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(సీపీఐ)కి కాంగ్రెస్ పార్టీ ఒక లోక్ సభతో పాటు ఎనిమిది అసెంబ్లీ సీట్లు కేటాయించింది. ఇవన్నీ ప్రాధాన్యత ఉన్న సీట్లే కావడం విశేషం. ఇందులో ఇప్పటికే వైసీపీకి, విపక్ష ఎన్డీయే కూటమికీ మధ్య హోరాహోరీ పోరు నడుస్తోంది. ఇలాంటి సమయంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల వ్యూహాత్మకంగానే ఈ సీట్లు కమ్యూనిస్టులకు ఇచ్చారా అన్న చర్చ మొదలైంది. ఏపీలో ఈసారి కాంగ్రెస్ తో ఉన్న ఇండియా కూటమి పొత్తులో భాగంగా గుంటూరు లోక్ సభ స్థానాన్ని సీపీఐకి కేటాయించారు. గుంటూరు లోక్ సభ స్థానం పరిధిలోకి వచ్చే మంగళగిరితో పాటు పలు సీట్లలో కమ్యూనిస్టుల ఓట్లను దృష్టిలో ఉంచుకుని ఈ సీటు ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సీట్ల విషయానికొస్తే విజయవాడ పశ్చిమ, విశాఖపట్నం పశ్చిమ, అనంతపురం, పత్తికొండ, తిరుపతి, రాజంపేట, ఏలూరు, కమలాపురం సీట్లు కేటాయించారు. ఇందులో కోస్తాంధ్రలో 3, రాయలసీమలో 5 ఉన్నాయి. ఈ సీట్లు మినహాయించి మిగిలిన చోట్ల కాంగ్రెస్ పార్టీ పోటీ చేయాల్సి ఉంది. వీటిలో 5 లోక్ సభ, 144 అసెంబ్లీ సీట్లకు కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థుల్ని కూడా ప్రకటించింది.

## కేసీఆర్ కుటుంబానికి రూ.2లక్షల కోట్ల ఆస్తులున్నాయ్!

- చిట్టా మొత్తం ఉంది.. బయటపెడతా.. సీబీఐతో విచారణ జరిపిస్తాం
- నేను కాంట్రాక్టర్‌ను అని రుజువు చేస్తే మంత్రి పదవి వదిలేస్తా
- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాదు: మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 5**

కేసీఆర్ కుటుంబానికి రూ.2లక్షల కోట్ల ఆస్తులున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తుల తాలూకు చిట్టా అంతా తన దగ్గర ఉందని, దాన్ని బయటపెడతానని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీ ఆస్తులపై క్యాబినెట్‌లో చర్చించి.. తీర్మానం చేసి, సీబీఐతో విచారణ జరిపించి.. అందర్నీ జైలుకు పంపుతామని హెచ్చరించారు. కేసీఆర్ ఓ సన్నాసి అని, ఏజెంట్లను, బ్రోకర్లను నియమించుకుని ధరణి, కాళేశ్వరం పేర్లతో రాష్ట్రాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుమార్తె కవితకు దుబాయ్‌లోని బూర్జ్ ఖలీఫాలోని 69వ అంతస్తులో ఫ్లాట్ ఉందని... గతంలో రూపాయికి లేని స్థాయి నుంచి, బూర్జ్ ఖలీఫాలో ఫ్లాట్ తీసుకునే స్థాయికి ఆమె ఎలా ఎదిగారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులను రికవరీ చేసి ప్రజలకు పంచుతామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ దీక్ష పేరుతో ఆస్పత్రుల్లో విటమిన్లు తీసుకున్నారని, ఆ విటమిన్లతో 50ఏళ్లు బతకొచ్చని చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ టీవీ చానల్‌తో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ సిరిసిల్లలో మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవన్నారు. తాను కాంట్రాక్టర్‌ను కాదని, కాంట్రాక్టర్‌ను అని రుజువు చేస్తే మంత్రి పదవిని వదులుకుంటానని స్పష్టం చేశారు.

## ఆ ఇద్దరూ.. మన దేశ ప్రధానులా?

- బీజేపీ నేతల వ్యాఖ్యలతో కేటీఆర్ షాక్
- సుభాష్ చంద్రబోస్ ప్రథమ ప్రధాని అన్న కంగనా
- మహాత్మాగాంధే మన ప్రధాని అన్న తమిళ బీజేపీ ఎంపీ అభ్యర్థి
- వీళ్లు ఎక్కడ డిగ్రీ చేశారన్న కేటీఆర్



**హైదరాబాద్:** భారతీయ జనతా పార్టీకి చెందిన కొందరు నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అడ్డంగా బుక్కవుతున్నారు. సోషల్ మీడియాలో నవ్వుల పాలవుతున్నారు. తాజాగా సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ మన దేశ ప్రధానులని ఓ ఇద్దరు బీజేపీ లీడర్స్ పేర్కొన్నారు. వీరి అజ్ఞానానికి దేశ ప్రజలందరూ నివ్వెర పోతున్నారు. భారతదేశ ప్రథమ ప్రధాని సుభాష్ చంద్రబోస్ అని ఓ టీవీ ఇంటర్వ్యూలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కంగనా రనౌత్ పేర్కొన్నారు. మరో బీజేపీ ఎంపీ అభ్యర్థి కే.అన్నామలై ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు. ఆ ఇద్దరు బీజేపీ లీడర్స్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నార్త్‌కు చెందిన ఓ బీజేపీ అభ్యర్థేమో సుభాష్ చంద్రబోస్ మన దేశ ప్రథమ ప్రధాని అని అంటారు. దక్షిణాదికి చెందిన మరో బీజేపీ నాయకుడేమో మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు. ఇలాంటి వారంతా ఎక్కడ డిగ్రీలు చేశారని వ్యంగ్యంగా ప్రశ్నించారు కేటీఆర్. ఈ వ్యాఖ్యలను విన్న నెటిజన్లు వీరిద్దరూ వాట్సాప్ యూనివర్సిటీ స్టూడెంట్స్ అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ బీజేపీ నేతలు మాట్లాడిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## రఘున్న గెలుపే అభివృద్ధికి మలుపు

**- ఎమ్మెల్యే బాలు నాయక్ .**



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 5 ప్రతినిధి సి రం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నేరెడుగుమ్మ మండలం మండల కేంద్రంలో నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో రాఘున్న ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలలో తన ప్రసంగం ద్వారా నూతన ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే బాలు నాయక్ .అనంతరం స్థానిక మండల జెడ్ పి టి సి మరియు వారితో పాటు 200 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి, కాంగ్రెస్ పార్టీలో వచ్చిన సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ శాలువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు జానా రెడ్డి , నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జడ్జివన్ రాం ఘనంగా జయంతి వేడుకలు

**లిచేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్**



మన సాక్షి గొంతుక / ప్రతినిధి :చేవెళ్ల

మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న హిమాయత్ నగర్ చౌరస్తా వద్ద ఉన్న డాక్టర్ బాబు జడ్జివన్ రాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ బాబు జడ్జివన్ రాం. జాతీయ నాయకుడు, స్వతంత్ర సమరయోధుడు,సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల పోరాట యోధుడు, విశిష్ట పార్లమెంటరియన్. నిజమైన ప్రజాసమ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాధ్యక్షుడు, అసాధారణ ప్రతిభవంతుడైనా వక్త.మహనీయుడు అని కొనియాడారు. బాబుజి విగ్రహానికి పామేనా భీమ్ భరత్ పూల మాల వేసి జయంతి లో పాల్గొన్నారు. ఆయన వేసిన మార్గం లో మనమందరం భాగస్వాములము కావాలి అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి చిల్కూర్ మాజీ సర్పంచ్ వీరభద్ర స్వామి పల్లగొల్ల అశోక్ యాదవ్ బైకని కుమార్ యాదవ్ షాబాద్ దాస్ కుశంగల నందు,హిమాయత్ నగర్ విలేజ్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్రకాయల రమేష్ యువజన సంఘాలు. డా. బి ర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంజర్ల శేఖర్, శాంతి యువజన సంఘం అధ్యక్షులు బుర్రకాయల నరేష్, మౌలానా అబ్దుల్ కలాం యువజన సంఘం అధ్యక్షులు రజాక్, గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 5 ప్రతినిధి సి రం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో డా.బాబూ జగ్జీవన్ రామ్ గారి 116వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రి, భారత రాజ్యాంగం పరిషత్ సభ్యుడు, భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో కరువు సమయంలో ఆహార కొలతను నివారించడానికి ప్రత్యేకంగా అదునపు మంత్స్య శాఖను ఏర్పరచడంలో కీలక భూమిక నేటి యువత ఈయనని ఆదర్శంగా తీసుకొని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి పంగునూరు లింగయ్య,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి,బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్, వనం బుచ్చయ్య,పున్న వెంకటేష్,వనం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెవైయం రాష్ట్ర అధికార ప్రతినిధిగా చింతకింది సంతోష్ యాదవ్ నియామకం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా చింతకింది సంతోష్ యాదవ్ ని నియమిస్తూనట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు.చింతకింది సంతోష్ యాదవ్ గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో 12సంవత్సరాల పాటు విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ సమస్యలపై పాటుపడ్డారు.క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా బాధ్యతలు మరియు రాష్ట్ర స్థాయి బాధ్యతలలో పనిచేశారు.ఎంతో మంది విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దిన ఘనత చింతకింది సంతోష్ యాదవ్ ది అని అన్నారు.ఇటీవలే భారతీయ జనతా పార్టీలో చేరిన సంతోష్ యాదవ్ ని భారతీయ యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని అన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను ఇచ్చినటువంటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి మరియు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ కి మరియు నా యొక్క ఎన్నికలకు సహకరించినటువంటి జనగామ జిల్లా అధ్యక్షులు అరుట్ల దశమంత రెడ్డి కి మరియు భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖకు మరియు జనగామ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధికార ప్రతినిధిగా ఎన్నిక అయినటువంటి చింతకింది సంతోష్ యాదవ్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడంలేదు

- కరెంటు కోతలతో కన్నీళ్లు పెట్టిస్తున్నారు
- చెన్నూరు పట్టణ కేంద్రంలో అనవసర కరెంటు కోతలు
- రాత్రింబవళ్ళు తేడా లేకుండా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న అధికారులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న స్థానికులు



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 5(చెన్నూరు)

చెన్నూరు పట్టణ కేంద్రంగా కరెంటు కోతలతో ప్రజలను కన్నీళ్లు అధికారులు పెట్టిస్తున్నారు అవసరం లేనప్పటికీ రాత్రింబవళ్ళు తేడా లేకుండా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తూ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు వేసవి కాల నేపథ్యంలో ఓ పక్క ఎండలు మండిపోతుంటే సంబంధిత అధికారులు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తుండగా ప్రజలు అతలాకుతలం అవుతున్నారు రోజులో దాదాపు ఆరు గంటలు కరెంటు కోతలు విధిస్తున్నారని మధ్యరాత్రి కూడా కనికరం లేకుండా విద్యుత్తు సరఫరా నిలివేస్తున్నారని ఇదేంటని ప్రశ్నిస్తే పొంతన లేని సమాదానాలు చెప్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గత నాలుగు నెలలుగా ఇదే తంతు నడుస్తుండగా గత పది రోజులుగా పెరిగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు అనవసరంగా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తే విధుల నుండి బహిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించినప్పటికీ ఆయన హెచ్చరికలను పెడచెవిన పెట్టి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న అధికారులపై స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ చర్యలకు పూనుకోవాలని స్థానికులు కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని తమ ధోరణి మార్చుకొని కరెంటు సరఫరాలో నిర్లక్ష్యం వహించవద్దని స్థానికులు సూచిస్తున్నారు.

## ఎస్సీ ఉపకులాలకు సీఎం రేవంత్ భరోసా

- ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు
- తహిసిల్దార్ నుంచే ఎస్సీ ఉపకులాలకు సర్టిఫికెట్‌లు
- ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరిస్తాననని హామీ
- సీఎం రేవంత్‌తో సమావేశమైన బైరి వెంకటేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ హైదరాబాద్:



ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలంటూ చేసిన వినతికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఆర్డీవో నుంచి కాకుండా తహిసిల్దార్ నుంచే ఎస్సీ ఉపకులాలకు క్యాస్ట సర్టిఫికెట్‌లు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ నివాసంలో బైరి వెంకటేశం సమావేశం అయి ఎస్సీ ఉపకులాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ ఉపకులాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు. దళిత ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత పదేళ్లుగా పోరాడుతున్న ఫలితంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని, కానీ మొన్న ప్రకటించిన కార్పొరేషన్‌లలో ఉపకులాల కార్పోరేషన్ ప్రస్తావన లేకపోవడం తమకు నిరాశ కలిగిందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకులు టి. ఎన్. స్వామి మిత అయ్యవార్,చంద్రగిరి సత్యనారాయణ సమగర, రాయిల లక్ష్మి నర్సయ్య చిందు,సిరిపాటి వేణు బుడ్గ జంగం, మటపతి నాగయ్య స్వామి, కర్నె రామారావు డక్కలి, శాఖమూరి యాదగిరి హెూలియదాసరి, గడ్డం సమ్మయ్య చిందు, ఔషాదం రవీందర్ గోసంగి, నర్సింగ్ మోరే మాంగ్,తల్వారే పరమేశ్వర్ మాంగ్, మహేందర్ దుర్గే మహర్,తులజాపూర్ శోభా మహర్, పురం శివశంకర్, బొబ్బిలి రమేష్ మాల జంగం, గడ్డం చిరంజీవి చిందు, కురువ బాలరాజు మదాసి కురువ, ఎత్తపు కేశవులు బ్యాగర, దొంబర దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 5 ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ . అనంతరం ఆ మహనీబావుడు సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధానిగా నిరుపేదల కొరకు ఉప ప్రధానిగా సేవలు ఎన్నో చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ సంఘ అధ్యక్షులు వెంకటేష్ , నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన పి ఏ సి ఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంసింగ్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బ్లాస్టింగ్ చేస్తున్న వ్యక్తులు అరెస్టు

**రిమాండ్‌కు తరలింపు.ఎస్ఐ.వెల్లడి**




మన సాక్షి గొంతుక /షాద్ నగర్ ప్రతినిధి.

గుట్టలను అక్రమంగా ప్లాస్టింగ్ చేస్తున్నారని విశ్వసనీయమైన సమాచారంతో శుక్రవారం కేశంపేట్ ఎస్సై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.ఎస్సై తెలిపిన కథనం ప్రకారం... కేశంపేట్ మండల పరిధిలోని తిమ్మాజిపేట్ మండలం బాజీపూర్ గ్రామానికి చెందిన జీనుకుంట్ల ప్రశాంత్, ఏక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన పల్లపు వెంకటయ్య అనే ఇద్దరు వ్యక్తులు మండల పరిధిలోని భైర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో ఉన్న గుట్ట వద్ద అక్రమంగా నిషేధిత జిలేటిన్ స్టిక్స్ మరియు డిటోనేటర్ లతో బ్లాస్టింగ్ కు పాల్పడుతున్నారని సమాచారం అందుకొని సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి ఇరువురిని పోలీస్ స్టేషన్ కు తరలించి,రిమాండ్ కు తరలించడం జరిగిందని మీడియా కు తెలిపారు.

## మద్దూర్ మండల అధ్యక్షుడిగా మేక మల్లేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ మద్దూర్ మండలం



సిద్దిపేట జిల్లా జనగామ నియోజకవర్గం మద్దూర్ మండల అధ్యక్షుడిగా గాగిల్లపురం కాంగ్రెస్ సీనియర్ మేకమల్లేశం ను నియమిస్తూ ఎమ్మెల్సీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆర్డర్ పత్రాన్ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మేకమల్లేశం మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ,సీఎం రేవంత్ రెడ్డికి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లకుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ 6వ క్లాస్ నుండి 10వ క్లాస్, ప్రవేశ పరీక్ష

**- సిద్దిపేట జిల్లాలో (15) కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్**



గజ్వేల్,ఏప్రిల్ 05,మనసాక్షి గొంతుక

సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్., మేడం అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ గారు తేదీ 07-04-2024 నాడు తెలంగాణ మోడల్ స్కూల్ 6వ క్లాస్, నుండి 10వ క్లాస్, ప్రవేశ పరీక్ష (ఎంట్రెన్స్ ఎగ్జామ్) సిద్దిపేట జిల్లాలో (15) కేంద్రల వద్ద సి.ఆర్.పి.సి 144 సెక్షన్ విదించనైనది,తేది 07-04-2024 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అమల్లో వున్నది.మరియు పరీక్ష కేంద్రాల పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని,మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గుమిగూడ వద్దని, మరియు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సంబంధిత పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయలని,పరిక్ష కేంద్రాల వద్ద పట్టిఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఎంట్రన్స్ టెస్ట్ రాయాలని సూచించారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చెక్కల బాలరాజు ముదిరాజ్**

**- జన జాతర సభలో పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటన**

గజ్వేల్,ఏప్రిల్ 05,మనసాక్షి గొంతుక

మెదక్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ దే అని బీసీ బిడ్డ అయినటువంటి నీలం మదును గెలిపించుకునే బాధ్యత ప్రతి బీసీ బిడ్డ బాధ్యత అని జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు చెక్కల బాలరాజ్ ముదిరాజ్ అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సోషల్ మీడియా అధ్యక్షుడు చెక్కల బాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈనెల 6 వ తేదీన తుక్కుగూడాలో నిర్వహించనున్న జన జాతర సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని కోరారు. జన జాతర సభలో పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రజల ముందు ప్రకటిస్తారని అన్నారు.జన జాతర సభకు కేపిసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే తో పాటు రాహుల్ గాంధీ మరియు అగ్ర నాయకులు వస్తారని అన్నారు.మెదక్ పార్లమెంట్ బరిలో నిలిచేందుకు నీలం మదుకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ బిడ్డగా నీలం మధు పార్లమెంట్ అభ్యర్థిగా రావడం వల్ల ముదిరాజ్ వర్గాల వారు సంతోషంతో ఏకమై నీలం మధు గెలుపుకై కృషి చేస్తామని వివిధ మండలాల కుల పెద్దలు అనడం సంతోషకరంగా ఉందని అన్నారు.మెదక్ పార్లమెంట్ స్థానం మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్లమెంట్ స్థానాలు భారీ మెజారిటీతో గెలవబోతుందని మెదక్ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి రాహుల్ గాంధీ గారికి గిఫ్టుగా ఇవ్వబోతున్నారని అన్నారు.







# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకి సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లో జనగామ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్, మండల యూత్ నాయకులు ఎద్దు హరీష్, గత కొద్దికాలంగా బచ్చన్నపేట మండల ఇన్చార్జిగా నూకల బాల్ రెడ్డి, ఉండి ఇప్పుడు పూర్తి మండల అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని మరింత ప్రజల ముందుకు తీసుకెళ్లి, రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో, కాంగ్రెస్ పార్టీకి మరింత మెజార్టీ అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ వినాయకరావు దేశ్పాండే విచ్చేసి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ హిందుత్వంలోనే పుట్టి జీవించి మరణించారు.వారు దేశ ఉప ప్రధానిగా చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసిత జనగామ జిల్లా ప్రముఖ గుజ్జుల కుమారస్వామి,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్,తోట భాను,ప్రాంత కార్యదర్శి పండరినాథ్,సమరసత ప్రముఖ్ ధనుంజయ్ మరియు జిల్లా నాయకులు రంగ నరసింహ రావు,గోనెల రమేష్,గునిగంటి రామకృష్ణ,సదానంద చారి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలి

**డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**







మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నేడు సాయంత్రం నిర్వహింపబోతున్న తెలంగాణ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులు, మహిళలు యువకులు,కార్మిక కర్షక మేధావులు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా జన జాతర బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించి కార్యకర్తలకు బూత్ లెవెల్ ఏజెంట్స్ కు సభను విజయవంతం చేయాలని దిశా నిర్ధేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఇంచార్జి భవాని రెడ్డి, మరియు చామల అనిల్ మరియు పట్టణ నాయకులు,మండలంలోని అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి అశ్వత్థ ఆంజనేయ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

**అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం**



గజ్వేల్,ఏప్రిల్ 05,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శుక్రవారం రోజు ఘనంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి అశ్వత్థ ఆంజనేయ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం నిర్వ హించారు. ఉదయం గణపతి పూజ,


పుణ్యాహవచనం, కలశ స్థాపన,గోపూజ హెూమం,అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వేద పండితులు తిగుళ్ల సనాతన సారధి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.



స్వామివారి కల్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కన్నుల పండుగగా వీక్షించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి అశ్వత్థ ఆంజనేయ స్వామి కరుణా కటాక్షం ఎల్లవేళలా పాములపర్తి గ్రామ ప్రజలందరికీ ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు తిగుళ్ల సనాతన సారధి,దేవాలయ అర్చకులు శ్రీనివాసా చార్య, రామాలయం అర్చకులు దేశాయి రాజశేఖర శర్మ,రావి చెట్టు హనుమాన్ దేవాలయ భక్త బృందం,అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "చలో తుక్కుగూడ" కదిలి వెళ్దాం విజయవంతం చేద్దాం

**"జన జాతర "సభను విజయవంతం చేయాలి**





మన సాక్షి గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం


జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , జంగిటి విద్యనాథ్ లు పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.నేడు జరిగే తుక్కుగూడ జన జాతర కు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, బూతు స్థాయి నుండి కార్యకర్తలు ప్రజలను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే,సోనియా గాంధీ రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిష్టాత్మకత కంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. తుక్కుగూడలో ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి 6 గ్యారంటీల మేనిఫెస్టో ఈ ప్రాంగణం నుండి విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు.అదేవిధంగా నేడు జరగబోయే జన జాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి......

జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి ని నియమించారు.ఈ సందర్భంగా కావ్య శ్రీ రెడ్డి మాట్లాడుతూ నా యొక్క నియామకానికి కృషిచేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి కి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికి ఇందిరాకి అలాగే రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతల అప్పగించినందుకు వారి యొక్క నమ్మకాన్ని మమ్ము చేయకుండా బాధ్యతలను నిర్వహిస్తారని మహిళా కాంగ్రెస్ అభివృద్ధికి క్షేత్రస్థాయి నుండి పార్టీ నిర్మాణానికి పనిచేస్తానని సందర్భంగా తెలిపారు.ఈ నియామకం కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి,జంగిటి విద్యనాథ్,మాసాపేట రవీందర్ రెడ్డి, దిడిగే రమేశ్,బందారం క్రాంతి,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా బానోతు బాల్ సింగ్.......

ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా బానోతు బాల్ సింగ్ ని నియమితులను చేసినట్లు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు నునావత్ సుమన్ నాయక్ తెలిపారు.డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ద్వారా నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి,తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్,నర్మెట్ట మండల అధ్యక్షుడు లక్ష్మి నారాయణ,భిక్షపతి,బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగ రావు

గజ్వేల్,ఏప్రిల్ 05,మనసాక్షి గొంతుక

గజ్వేల్ : దేశ మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా కొండపాక మండలం లోని వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు,శ్రామికులు,సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక,ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తూనే సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు.దళితుల హక్కుల అమల్లో కీలక పాత్ర పోషించడం తో పాటు వారు విద్యావంతులుగా ఆత్మాభిమానం కలిగిన వారీగా ఉండాలని జీవితాంతం పరితపించారన్నారు.ఈ కార్యక్రమంలో కొండపాక మండల ఏసి సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్,కోఆర్డినేటర్ చిరంజీవి,మాజీ మండల అధ్యక్షులు ఆనంతుల నరేందర్,దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజా అఖిల్, కొండపాక సోషల్ మీడియా మెరుగు ప్రభాస్,,వెలికట్ట గ్రామ ప్రధాన కార్యదర్శి దొమ్మట మహేష్,బీసీ సెల్ అధ్యక్షుడు కొమురవెల్లి శీను, యూత్ కాంగ్రెస్ డాన్ శీను వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వాసవి క్లబ్ గ్రేటర్,వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల వితరణ




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ మరియు వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షుడు పడకంటి రవీందర్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఉచిత మజ్జిగ ప్యాకెట్ల వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షుడు పడకండి రవీందర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ గాని వనిత క్లబ్ కానీ,వారి వారి పుట్టినరోజులు గాని పెళ్లి రోజులని ఏదో ఒక రోజున తప్పకుండా ఏదో ఒక సేవా కార్యక్రమం చేపడతామని అలాగే దాన్ని దృష్టిలో ఉంచుకొని కూడా ఒక సేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత మజ్జిగ వితరణ సేవా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపిసి డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్,జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు హాజరయ్యి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో మాధంశెట్టీ వరూధిని,క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి అనూజ,కోశాధికారి పులిగిల్ల నాగమణి,కొత్త కొండ సంతోష్,గట్టు రాధాకృష్ణ,పడకంటి ఉపేందర్,పడకంటి రజిత,ఎర్ర%శీ% మల్లికార్జున్,బెజుగం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పాల్సన్ రాజు జన్మదినం

### జనగామ జిల్లా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ



మన సాక్షి గొంతుక/జనగామ:

జనగామ జిల్లా కేంద్రంలో కరుణాపురం క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్,సోసైటీ ఆఫ్ క్రైస్ట్ ఫౌండర్,అంతర్జాతీయ ప్రసంగీకులు,ప్రవక్త రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు జన్మదినం సందర్భంగా శుక్రవారం జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. సొసైటీ ఆఫ్ క్రైస్ట్ కరుణాపురం ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమాన్నిఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేసి ప్రారంబించారు.జన్మదినం సందర్భంగా రోగులకు అరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బలవర్ధకమైనవి అందజేయడం అభినందనీయమని డాక్టర్ బిక్షపతి అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ మాట్లాడుతూ పాల్సన్ రాజు స్వశక్తితో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి ఎందరికో ఆదర్శప్రాయులయ్యారని అన్నారు.ఆసియాలో అతిపెద్ద ప్రార్థన మందిరం కరుణాపురంలో నిర్మించి తెలంగాణకే తలమానికంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గెత్సేమనే ప్రార్థన సంఘ నాయకులు మెకానికల్ రవి, కాగితాల రవి,అనిల్,ఐజాక్ తదితరులు పాల్గొన్నారు..

# బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూకల బాల్రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఇన్చార్జిగా గత నెల రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన నూకల బాల్రెడ్డి ని మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఎమ్మెల్సీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆర్డర్ పత్రాన్ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు , కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ,సీఎం రేవంత్ రెడ్డికి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లకుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు.

### జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిన్నింటి కావ్య శ్రీరెడ్డి



జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిన్నింటి కావ్య శ్రీరెడ్డి నీ నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అందజేశారు .ఈ సందర్భంగా కావ్య శ్రీ రెడ్డి మాట్లాడుతూ నా యొక్క నియామకానికి కృషిచేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి కి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికి ఇందిరా కి ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతల అప్పగించినందుకు వారి యొక్క నమ్మకాన్ని మమ్ము చేయకుండా బాధ్యతలను నిర్వహిస్తారని మహిళా కాంగ్రెస్ అభివృద్ధికి క్షేత్రస్థాయి నుండి పార్టీ నిర్మాణానికి పనిచేస్తానని సందర్భంగా తెలిపారు. ఈ నియామకం కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, పిన్నింటి నారం రెడ్డి ,జంగిటి విద్యనాథ్, వేముల వెంకట్, బందారం క్రాంతి, మైపాల్ రెడ్డి, దిడిగా రమేష్, పిన్నింటి బాపురెడ్డి, పాల్గొన్నారు



## మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆర్.అండ్. బి అధితి గృహ ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మహాత్మ చారి కర్రే నరేష్ లు మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించి, అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు, సంక్షేమ రాజ్యం కోసం విశేష కృషి చేసిన మాజీ ఉప ప్రధానమంత్రి, కార్మికుల పక్షపాతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మహానేతకు నమస్సుమాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో, నల్లగోని పుష్ప బాలకిషన్,మిన్నలాపురం సిద్దులు టౌన్ కోశాధికారి, గోలి బుచ్చిరాజు, దిడ్డిగ రమేష్, గంగరబోయిన మహేందర్, యం.డి యూసుఫ్ మండల మైనారిటీ అధ్యక్షుడు, జంగిడి విద్యానాధ్, వేముల వెంకట్ గౌడ్, అబ్బసాయిలు, నీల క్రిష్టవేణి టౌన్ మహిళా అద్యక్షురాలు, నీల మల్లేష్, బోడపట్ల అయిలయ్య నక్కవానిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు, సందెల రాము, యం.డి యాకుబ్, అఖిల్, బేతి క్రిష్ణమూర్తి, తమ్మడి మహెందర్, ఆరె మోహన్, కోండ్ర జార్జీ, బొమ్మెన రాజయ్య, పొన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనజాతర విజయవంతం చేద్దాం

### ఓ బి సి జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్


మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఓ బి సి జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. నేడు జరిగే తుక్కుగూడ జన జాతర కు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, బూతు స్థాయి నుండి కార్యకర్తలు ప్రజలను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే,సోనియా గాంధీ రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిష్టాత్మకత కంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. తుక్కుగూడలో ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి 6 గ్యారంటీల మేనిఫెస్టో ఈ ప్రాంగణం నుండి విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు.అదేవిధంగా నేడు జరగబోయే జన జాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



కాంగ్రెస్ పార్టీ జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి

జనగామ నియోజక వర్గంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు డిసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం నియామక పత్రాలను అందజేశారు.జనగామ మండల అధ్యక్షునిగా లింగాల నర్సిరెడ్డి,జనగామపట్టణ అధ్యక్షుడిగా చెంచారపు బుచ్చిరెడ్డి,తరిగొప్పుల మండల అధ్యక్షుడిగా వగలబోయిన యాదగిరి గౌడ్,బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా నూకల బాల్ రెడ్డి,నర్మెట మండల అధ్యక్షుడిగా రాజబోయిన లక్ష్మీనారాయణ ముదిరాజ్ లను మండల అధ్యక్షులుగా నియామకం చేసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తర్వులు జారీ చేసిన పత్రాలను డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలు పరుస్తుంది పేర్కొన్నారు.

## డా. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరం పునరంకితం అవుదాం

### జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

డా. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరం పునరంకితం అవుదాం అని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.డా. బాబూ జగ్జీవన్రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికిపూల మాల వేసి ఘనంగా స్మరించుకున్నారు.స్వాతంత్ర్య సమరయోధులు,దళితుల వికాసం కోసం కృషి చేసిన భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా,ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ,వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరం పునరంకితం అవుదాం అన్నారు.

### తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.......

భారత మాజీ ఉప ప్రధాని,సమతా వాది బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుడి ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దళితరత్న డాక్టర్ సి.హెచ్ రాజమౌళి,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు పరశురామ్,సీనియర్ అంబేద్కరీయులు కాసాని ఉపేందర్,మాచర్ల ఆశీష్,డాక్టర్ పీఎస్ మచ్చ కుమార్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 5**
వేసవి సెలవుల్లో తిరుమలకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్టు టీటీడీ ఈవో ధర్మారెడ్డి చెప్పారు. ఈ రద్దు నిర్ణయం వచ్చే మూడు నెలలపాటు అమల్లో ఉండనున్నట్టు వెల్లడించారు. ఎక్కువ మంది సాధారణ భక్తులకు స్వామి వారి దర్శనాన్ని త్వరగా కల్పించాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.





# పంచతంత్రం

## కాంగ్రెస్ మేనిఫెస్టో ఇదే..

**ఆంధ్రప్రభ స్మార్ట్, ఢిల్లీ ప్రతినిధి :** గ్యారెంటీ గ్యారెంటీ అని మోదీ చెబుతారు... కానీ ప్రజల దగ్గరకు ఈ గ్యారెంటీ చేరలేదు. కాంగ్రెస్ పార్టీ అలా కాదు. చెప్పింది చెప్పినట్టు చేస్తుందని ఆ పార్టీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే అన్నారు. లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే న్యాయ్ పత్ర 2024 పేరుతో 48 పేజీల మేనిఫెస్టోను విడుద ల




చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల కిందట మోదీ మాట్లాడుతూ, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు, కానీ ప్రజలకు ఇప్పటి వరకూ ఉద్యోగాలు చేరలేదని ఖర్గే విమర్శించారు. పేద మహిళలకు ఏడాదికి రూ.లక్ష అందిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేస్తాం ఖర్గే హామీ ఇచ్చారు.

### సంపన్నుల కోసమే మోదీ పాలన : చిదంబరం

మోదీ పాలనలో ప్రజాస్వామ్యం బలహీనపడింది. ఒక్క శాతం ఉన్న ధనికుల కోసమే బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తుంది. నిరుపేదలను మోదీ సర్కార్ మోసం చేసిందని, దేశంలోని అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని, ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగిపోయింది వృద్ధిరేటు పెరగలేదు, ఐదేళ్లుగా వేతనాలు కూడా పెరగలేదని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం అన్నారు. యూపీఏ హయాంలో 7.8శాతం వృద్ధిరేటు నమోదైంది దేశవ్యాప్తంగా కులగణన చేస్తాం. 30 లక్షల ఉద్యోగాల కల్పన, రూ.5వేల కోట్లతో యువతకు స్టార్టప్ ఫండ్ ఏర్పాటు చేస్తామని చిదంబరం హామీ ఇచ్చారు.

### ఐదు గ్యారెంటీలు .. 25 హామీలు

ఐదు గ్యారెంటీలు 25హామీలతో ఈ మేనిఫెస్టోలో మహిళలు, రైతులు, యువతకు, పెద్దపీట వేసింది కాంగ్రెస్. సమ న్యాయ్( హిస్సేరీ న్యాయ్), కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, యువ న్యాయ్, నారీ న్యాయ్ పేర్లతో ఐదు గ్యారెంటీలను మేనిఫెస్టోలో రూపొందించింది. ఒక్కో గ్యారెంటీ కింద ఐదేసి హామీలు.. మొత్తం 25 హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచింది. యువతకు ఉద్యోగాలు, రైతులకు కనీస మద్దతు ధర, కార్మికులకు రోజుకు కనీస వేతనం, కులగణన, ఆర్థిక సర్వే, సురక్షిత రాజ్యాంగం, పౌరుల హక్కులకు ప్రాధాన్యం ఇచ్చింది.

- మహిళలకు ఇంపార్టెన్స్
- యువతకు ఉపాధి
- రైతులకు వెన్నుదన్ను
- శ్రామికులకు భరోసా
- అన్నిటికీ సమన్యాయం

### పంచ్ న్యాయ్ ఇలా ...

గృహలక్ష్మి పథకంలో మహిళల ఖాతాల్లోకి నగదు జమ, రూ.450కి వంటగ్యాస్ సిలిండర్, బస్సు ప్రయాణంలో మహిళలకు రాయితీ, రైతులకు కనీస మద్దతు ధరపై హామీ, వ్యవసాయ పరికరాల ధరలపై జీఎస్టీ మినహాయింపు, పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు, కులగణన ఆధారంగా రిజర్వేషన్ల కల్పన, రిజర్వేషన్లపై 50శాతం పరిమితి తొలగింపు, న్యాయ్ యోజనలో పేద కార్మిక కుటుంబాలకు ఏడాదికి రూ.72 వేల సహాయం, రైల్వే ఛార్జీల తగ్గింపు, వృద్ధులకు టికెట్లపై రాయితీ, రైల్వేల ప్రైవేటీకరణ నిలిపివేత, చిన్నతరహా పరిశ్రమల రుణాలను మాఫీ చేసి.. తక్కువ వడ్డీకి రుణాల పంపిణీ వంటి హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచారు, పేద మహిళలకు ఏడాదికి రూ.లక్ష అందిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేస్తాం. కిసాన్ న్యాయ్ పేరుతో రైతులను ఆదుకుంటాం. పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకు వస్తాం. రైతులను ఆదుకునేందుకు రుణసాయం చేస్తాం అని మ్యేనిఫెస్టోలో కాంగ్రెస్ స్పష్టం చేసింది.

### ఆ ఐదు గ్రామాలు తెలంగాణాకే..

ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణాలో కలుపుతామని తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక మేనిఫోస్టో ప్రకటించింది.ఈ ఐదు విలీన గ్రామాలను తెలంగాణలో తిరిగి కలుపుతామని తెలిపింది. ఢిల్లీ నుంచి న్యాయ్ పత్ర పేరుతో మేనిఫెస్టోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి విడుదల చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో పోలవరం ముంపు మండలాలు కలిసిన విషయం తెలిసిందే. భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలుపుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎటపాక, గుండాల, పురుషోత్తమపట్నం, కన్నాయిగూడెం, పిచుకలపాడు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలుపుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.

# అప్పుల ఊబిలో ఏపీ

- ప్రతి వ్యక్తిపై రూ.2 లక్షల రుణభారం
- పనికి మాలిన మద్యంతో కేజీహెచ్‌లో 534 మంది చేరారు
- జనం మార్పు కోరుతున్నారు
- ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరీ



( ఏలూరు బ్యూరో, ప్రభన్యూస్) : ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరులో శుక్రవారం విలేఖరులతో మాట్లడుతూ,రాష్ట్రంలో ప్రతీ వ్యక్తిపై రూ. 2 లక్షల భారం ఉందన్నారు. రాష్ట్ర సచివాలయం, గనులను తాకట్టు పెట్టేందుకు సీఎం జగన్ రెడీ అవుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నాణ్యత లేని మద్యం అమ్ముతున్నారని, దాని వల్ల చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. విశాఖ కేజీహెచ్‌లో 534 మంది మద్యం తాగి అనారోగ్యం పాలయ్యారని, వారిలో 200 మంది చనిపోయేలా ఉన్నారని పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు.

**జనం మార్పు కోరుతున్నారు**

రాష్ట్రంలోని పరిస్థితుల దృష్ట్యా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మే 13 తర్వాత రాష్ట్రంలో ఈ మార్పు మొదలు అవుతుందని, మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ కూటమికి మద్దతు పలకాలన్నారు. దేవాదాయ శాఖలో పనిచేసే ఉద్యోగులను ఎన్నికల విధుల్లో తీసుకోవాలని ఎన్నికల కమిషన్ భావిస్తోందన్నారు. వచ్చేది ఉత్తరాయనం పండుగలు సీజన్ కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధుల నుంచి ఎండోమెంట్ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించాలని పురందేశ్వరి కోరారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో
# కీలక పరిణామం

- ఎమ్మెల్సీ కవితను విచారించేందుకు కోర్టు అనుమతి కోరిన సీబీఐ
- నేడు రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్
- తిహార్ జైలులోనే కవితను విచారించే అవకాశం

లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కవితను విచారించేందుకు సీబీఐ సిద్ధమైంది. ఈ మేరకు సీబీఐ న్యాయవాదులు నేడు రౌస్ అవెన్యూ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు.. ఇప్పటికే ఈ కేసులో కవితను నిందితురాలిగా చేర్చిన సీబీఐ, గతంలోనే తమ ఎదుట హాజరుకావాలని కవితకు నోటీస్ ఇచ్చింది. అయితే అప్పట్లో కవిత విచారణకు హాజరుకాలేదు. దీంతో తాజాగా ఆమెను విచారించాలనిసీబీఐ నిర్ణయం తీసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చినట్లయితే ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్న ఆమెను అక్కడే విచారించనున్నరు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# భక్తులకు గుడ్‌న్యూస్

- వేసవిలో తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు
- సిఫార్స్ లేఖలపై కూడా దర్శనాలు నో
- మూడు నెలల పాటు అమలు
- సామాన్యులకు త్వరగా దర్శన భాగ్యం
- వెల్లడించిన టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

వేసవి సెలవుల కారణంగా తిరుమల కు భారీ సంఖ్యలో వచ్చే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ భక్తులకు సైతం త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు గాను వచ్చే మూడు నెలల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం సమావేశం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన వేళలు కల్పించడానికి సిఫార్సు లేఖలపై వీఐపీ దర్శనాన్ని రద్దు చేసినట్లు వివరించారు. క్యూ లైన్లు, కంపార్ట్‌మెంట్లు, బయట లైన్లలో వేచి ఉండే భక్తులకు అన్నప్రసాదం, మజ్జిగ, స్నాక్స్ , వైద్య సదుపాయాలు నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు. మాఢ వీధులు, నారాయణగిరి గార్డెన్స్ వెంబడి కూల్ పెయింటింగ్స్, డ్రింకింగ్ వాటర్ పాయింట్లు నెలకొల్పుతున్నామని పేర్కొన్నారు. వేసవి రద్దీ సమయంలో భక్తులకు సహాయం అందించేందుకు స్కౌట్స్, గైడ్స్‌తో పాటు 2500 మంది శ్రీవారి సేవకులను నియమించామని తెలిపారు. వేసవి వేడి రోజులలో శేషాచల అటవీ ప్రాంతాల్లో ఫ్లాష్ అగ్ని ప్రమాదాలను నివారించడానికి టీటీడీ అటవీ శాఖ, ప్రభుత్వ అగ్నిమాపక శాఖ ద్వారా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## వడ్లపై కాకుండా
# వలసలపైనే రేవంత్ దృష్టి



- కాంగ్రెస్ వన్నీ అబద్ధపు హామీలే..
- ఒకసారి మోస పోయాం.. మరోసారి వద్దు
- మెదక్ లోక్‌సభ సన్నాహక సభలో హరీష్ రావు విమర్శలు

వడ్లపై దృష్టి పెట్టమంటే వలసలపై రేవంత్ రెడ్డి నజర్ పెట్టారన్నారు హరీష్‌రావు. మెదక్ జిల్లా పాపన్నపేటలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని ఫైర్ అయ్యారు. ఒకసారి మోసపోయామని.. మళ్లీ మోసపోవద్దన్నారు.

**రుణ మాఫీ చేయని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే ..**

రుణమాఫీ చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు హరీష్ రావు . తమ నేతల ఇళ్లకు వెళ్లి ఎందుకు కలుస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ జనాన్ని నట్టేటా ముంచిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ తోనే మెదక్‌కు రైల్వే లైన్, మెడికల్ కాలేజీ వచ్చాయని గుర్తు చేశారు. పాపన్న పేటలోని 7 మండలాలలకు నీళ్లిచ్చింది కేసీఆర్ అని గుర్తు చేశారు..

# అధైర్యపడొద్దు
# భరోసాగా మేమున్నాం

- రైతులకు అండగా ఉంటాం
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాడుదాం
- కరీంనగర్ పొలం బాటలో కేసీఆర్
- ముగ్ధుంపుర్‌లో ఎండిన పంట పొలాల పరిశీలన
- బాధిత రైతులకు ఓదార్పు



పంట నష్టపోయిన రైతాంగానికి కష్టకాలంలో బీఆర్ఎస్ అండగా ఉంటుందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, గులాబీ దళపతి కేసీఆర్ హామీ ఇచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా ముగ్ధుంపూర్ లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టం పై రైతులను అడిగి తెలుసుకున్నారు. కళ్ళముందే పంట ఎండిపోతుందని వాపోయిన రైతులను ఓదార్చారు. రైతన్నలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, ఇలాంటి పరిస్థితి తెలంగాణలో వస్తుందని ఊహించలేదన్నారు. అన్నం పెట్టే అన్నదాతలకు సాగునీరు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ధైర్యంగా ఉండండి సాగునీరు ఇవ్వలేని ప్రభుత్వంపై పోరాడుదాం అని రైతులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ వెంట కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ విప్ బాల్క సుమన్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తో పాటు బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల తో పాటు రైతులు ఉన్నారు.

**నిండా మునిగాం..**

చూడటానికి పచ్చగా వున్నా... మొత్తం నీళ్లు లేక నేర్రలు పటింది, గత ఏడాది పెట్టుబడి పోను... 3 లక్షల 50 వేలు లాభం వచ్చింది. ఇప్పుడో ఎకరానికి 20 వేలు కౌలుకు 10 ఎకరాలు తీసుకున్న, మొత్తం నష్టమే మిగిలింది.

**శంకర్, రైతు, ఇరుకుల్లా గ్రామం**

**కాంగ్రెస్ మాటలతో మోసపోయాం..**

కాళేశ్వరం నీళ్లు అందక ఇప్పుడు ఎండిపోయిన్నది గుండి వాగు, పెద్దవాగు ఎండిపోయాయి. ఇక్కడ నేలలు మొత్తం నేర్రెలు పట్టాయి. ముగ్ధంపూర్ పరిసరాల్లోని వరి పొలాలు మొత్తం ఎండిపోయాయి. కాళేశ్వరం కుంగింది అని చెప్పి మా పొట్ట కొట్టారు. ఎన్ని ప్రాజెక్టులు కూలిపోలేదు. అంతా మాత్రాన రైతుల జీవితాలు ఆగం చేస్తారా? కాంగ్రెస్ చెప్పిన మాయ మాటలతో మోస పోయాం

**గాండ్ల లక్ష్మీ నారాయణ, రైతు, ముగ్ధంపూర్ గ్రామం**

TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక



శనివారం 6 ఏప్రిల్ 2024

# ఫ్యామిలీ ఆడియెన్స్‌కు చేరువైంది

"భ్రమరాంభ థియేటర్‌లో నేను సినిమా చూశాను. 90శాతం యూత్ ఆడియెన్స్ కనిపించారు. వాళ్లంతా కథలో ఇన్‌వాల్వ్ అయి సినిమాను బాగా ఎంజాయ్ చేశారు. ఫ్యామిలీ ఆడియెన్స్ ఎక్కువగా వస్తున్నారని అమెరికా నుంచి రిపోర్ట్స్ వచ్చాయి. మొత్తంగా ఈ సినిమా మేము టార్గెట్‌గా పెట్టుకున్న కుటుంబ ప్రేక్షకులకు చేరువైంది' అన్నారు అగ్ర నిర్మాత దిల్ రాజు. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా పరశురామ్ దర్శకత్వంలో ఆయన తెరకెక్కించిన 'ఫ్యామిలీ స్టార్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ 'ఈ సినిమాలోని ఎమోషన్స్‌తో ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతున్నారు.

తమ కుటుంబాలను గొప్ప స్థానంలో నిలబెట్టిన రియల్ ఫ్యామిలీ స్టార్స్ కొందరిని మా టీమ్ త్వరలో కలవబోతున్నది. ఇప్పటికే మూడు కుటుంబాలను ఎంపిక చేశాం' అన్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌ను నమ్మి ఈ కథ రాశానని,



ఇదొక ఆణిముత్యంలాంటి సినిమా అని, కుటుంబం కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి ఈ చిత్రాన్ని అంకితమిస్తున్నానని దర్శకుడు పరశురామ్ తెలిపారు.

ప్రేక్షకులతో కలిసి సినిమా చూశానని, అందరూ చప్పట్లు కొడుతూ, నవ్వుతూ, ఎమోషనల్‌గా ఫీలవుతూ సినిమాను ఆస్వాదిస్తున్నారని కథానాయిక మృణాల్ ఠాకూర్ చెప్పింది.







'కిర్రాక్ పార్టీ'తో ఇండస్ట్రీలోకి వచ్చి 'ఛలో'తో టాలీవుడ్‌కు హలో చెప్పింది రష్మిక . ఆ తర్వాత అగ్ర హీరోల సినిమాల్లో వరుస అవకాశాలు అందుకుంటూ నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకుంది. సవాళ్లతో కూడిన పాత్రల్లోనైనా అలవోకగా చేసి విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ బ్యూటీ రికార్డులు బ్రేక్ చేస్తోంది. 'పుష్ప'లో శ్రీవల్లి పాత్రనైనా.. 'యానిమల్'లో గీతాంజలి పాత్రనైనా తనదైన శైలిలో నటించి మెప్పించే ఈ అమ్మడి పుట్టిన రోజు సందర్భంగా ఆమె సొంతం చేసుకున్న కొన్ని ఘనతలను చూద్దాం..

~~27~~ to 28

# కిర్రాక్ టు నేషనల్ క్రష్




### అక్కడ వేడుకలకు హాజరైన తొలి సెలబ్రిటీ..

ఇటీవల టోక్యోలో జరిగిన క్రంచీ రోల్ అనిమే అవార్డులకు రష్మిక హాజరైంది. అక్కడ అభిమానులు 'పుష్ప' సినిమాలో శ్రీవల్లి పాత్రకు సంబంధించిన ఫొటోలు పట్టుకొని వారి అభిమానాన్ని చూపించారు. దీంతో పాటు మరో అరుదైన ఘనత కూడా ఆమె సొంతం చేసుకుంది. భారతదేశం నుంచి ఈ అవార్డు వేడుకకు హాజరైన తొలి సెలబ్రిటీ రష్మిక కావడం విశేషం. దీంతో పలువురు ప్రముఖులు కూడా రష్మికపై ప్రశంసలు కురిపించారు.

### ఆ బ్రాండ్ అడ్వకేట్‌గా ఎంపికైన తొలి భారతీయురాలు..

తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలతో బిజీగా ఉండే రష్మిక ఇటీవల కొత్త ప్రయాణాన్ని మొదలు పెట్టింది. జపాన్‌కు చెందిన ఒనిట్సుకా టైగర్ ఫ్యాషన్ సంస్థకు 'బ్రాండ్ అడ్వకేట్ 'గా వ్యవహరిస్తోంది. ఆ సంస్థకు బ్రాండ్ అడ్వకేట్ గా నియమితులైన ఫస్ట్ భారతీయురాలు తానేనని స్వయంగా వెల్లడించి ఆనందం వ్యక్తం చేసింది. గతేడాది నిర్వహించిన 'మిలాన్ ఫ్యాషన్ వీక్'లోనూ ఈ సుందరి హొయలొలికించింది.

### ఫోర్బ్స్ లిస్టులో అగ్ర స్థానం..

ఈ ఏడాది ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకటించిన 'ఫోర్బ్స్ ఇండియా 30 అండర్ 30' జాబితాలోనూ రష్మిక స్థానం సంపాదించుకుంది. ఏటా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచే వ్యక్తుల జాబితాను ఫోర్బ్స్ విడుదల చేస్తుంది. 30 ఏళ్ల వయసు లోపున్న 30 మంది ప్రతిభావంతుల లిస్ట్‌ను తాజాగా విడుదల చేసింది. ఇందులో పలు రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి జాబితాను సిద్ధం చేస్తుంది. దీంట్లో రష్మిక అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన శ్రీవల్లి తనను ఎంపిక చేసిన వారికి కృతజ్ఞత చెప్పింది.

### ఆ అవార్డులకు ఇండియా నుంచి ఏకైక నటి..

తన నటనతో ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న రష్మిక ఇటీవల అరుదైన ఘనతను సాధించింది. నెదర్లాండ్స్‌కు చెందిన సెప్టిమిస్ అవార్డ్స్ నామినేషన్స్‌లో నిలిచింది. నెదర్లాండ్స్‌కు చెందిన ఈ సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ పరిశ్రమకు సంబంధించిన కొన్ని విభాగాల్లో బెస్ట్ అవార్డ్స్ ప్రకటిస్తుంది. ఈ క్రమంలోనే బెస్ట్ ఏషియన్ యాక్ట్రెస్ నామినేషన్స్‌లో ఇండియా నుంచి మన రష్మిక మందన్న నిలిచింది.

### సోషల్ మీడియాలోనూ సరిలేని రికార్డు..

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మికకు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. 43 మిలియన్ల మందితో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన హీరోయిన్స్‌లో ఒకరిగా ఆమె ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఈ మార్క్‌ను చేరుకున్న తొలి హీరోయిన్‌గానూ క్రేజ్ దక్కించుకుంది. ఇక మొదటి సినిమాలోనే తన నటనకు గాను ఉత్తమ నటిగా సైమా అవార్డును సొంతం చేసుకుంది రష్మిక. ఇప్పటి వరకు ఇదే జాబితాలో ఆమె తొమ్మిది సార్లు అవార్డు అందుకుంది.


మరికొన్ని నెలల్లో 'పుష్ప 2'తో మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమైన రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది.

## జానకిగా అనుపమ



అనుపమ పరమేశ్వరన్ గురించి ఇప్పుడు తెలియనోళ్లు ఉండరు.. రీసెంట్‌గా టిల్లు స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఆ సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ అయ్యింది.. అంతేకాదు 100 కోట్ల క్లబ్ లోకి చేరింది.. ఆ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న అనుపమ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.. మలయాళం సినిమా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' పేరుతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. టిల్లు స్క్వేర్ లో గ్లామర్ లుక్ లో ఆకట్టుకున్న ఈ అమ్మడు ఇప్పుడు రాబోతున్న సినిమాలో మాత్రం న్యాయం కోసం ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోరాడే అమ్మాయి పాత్రలో నటిస్తుంది. లాయర్‌గా సీనియర్ నటుడు సురేశ్ గోపి నటిస్తున్నారు.. తాజాగా ఈ సినిమాలో తన డబ్బింగ్ పనులను పూర్తి చేసినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా అనుపమ తెలిపింది.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడే జానకి అనే యువతిగా అనుపమ పరమేశ్వరన్ కనిపించనుండగా ఆమెకు లాయర్ గా సురేశ్ గోపి నటిస్తున్నారు.. ఈ సినిమాకు ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించారు..

## బికినీలో సన్యా



బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ దంగల్ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సన్యా మల్హోత్రా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మొదటి సినిమా లో బబిత కుమారి పాత్రలో చిన్న అమ్మాయిగా కనిపించిన సన్యా ఇప్పుడు పెద్ద అమ్మాయిగా అయ్యింది. సోషల్ మీడియాలో పెద్ద అందాలతో కనువిందు చేస్తుంది. ఈ మధ్య కాలంలో వరుసగా సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అంతకు మించి అంటూ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్లు ఎప్పటికప్పుడు ఈమె అందాలకు ఫిదా అవుతూ ఉన్నారు. తాజాగా మరోసారి తన బికినీ అందాల ఫోటో షూట్ ను షేర్ చేసి కన్నుల విందు చేసింది. స్విమ్మింగ్ పూల్ లో బికినీ ధరించి అలా స్టైల్‌గా కెమెరా కు ఫోజ్ ఇచ్చిన సన్యా మల్హోత్రా ఫోటోలు చూసిన నెటిజన్స్ లో ఉక్కిరి బిక్కిరి మొదలు అయ్యింది అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. మొత్తానికి సన్యా అందాల ఆరబోతకు అంతా ఫిదా అవుతున్నారు.